# ప్రజా సమస్యలపై స్పందించాలి

• వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 8 : ప్రజలు ఎంతో నమ్మకంతో వారి సమస్యలను మనకు వివరిస్తారని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో పద్మావతితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగుడి వద్దకు కలెక్టర్ వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నిలిచిపోయిన రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజావాణికి మొత్తం 43 ఆర్జీలు రాగా ఆయాశాఖలకు బదిలీ చేస్తూ వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ పోస్టర్‌ను విడుదల చేశారు.

### బడీడు పిల్లలను పనిలో పెట్టుకోకూడదు

బడీడు పిల్లలు పాఠశాలకు కాకుండా ఇతర పనులు చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే కేసులు బుక్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్మైల్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా పిల్లలను హోటళ్లు, చిన్న పరిశ్రమలు, పత్తి చేల్లో పనిచేస్తున్నట్లు గమనిస్తే సంబంధిత యాజమానులపై కేసులు బుక్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసమే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు,ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని ఆదేశించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 31వతేదీ వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, ఏఎస్పీ రామదాసు తేజవత్,ఆర్డీవో పద్మావతి, మహిళా శిశు సంక్షేమ అధికారి సుశీత, డీపీవో సురేశ్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఆలివేలమ్మ, డీసీపీవో రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

### 31వరకు సీఎంఆర్ ధాన్యం అందించాలి

జిల్లాలోని రైస్‌మిల్లుల రోజవారీ మిల్లింగ్ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకి అందించేలా చర్యలు చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ సోమవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో నిర్వహించిన వీసీ ద్వారా సీఎంఆర్ ధాన్యం సేకరణ, ప్రజాపాలన దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్‌సీఐకి ఇవ్వకపోవడంతో రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని, ఈనెల 31 తేదీ లోగా జిల్లాల వారీగా ఇవ్వాల్సిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించే విధంగా రోజవారీ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులను ఆదేశిస్తూ రైస్ మిల్లులు తమ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి ఏ రోజుకు ఆ రోజు ఎఫ్‌సీఐకి బియ్యం పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే మిల్లులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభయ హస్తం దరఖాస్తులను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అలాగే కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ కలెక్టరేట్‌లో రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సి చర్యలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కొండల్ రావు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి సమస్యలపై వినతి



హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుకు సమస్యలు విన్నవిస్తున్న నాయకులు

పాన్‌గల్, జనవరి 8 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ జయరాములుసాగర్‌తోపాటు నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా డ్రైనేజీ కాల్వలు, 24గంటల సింగిల్‌ఫేజ్ కరెంట్, భూసమస్యలను పరిష్కరించినట్లు సర్పంచ్‌తెలిపారు. కార్యక్రమంలో నాయకుడు గోవర్ధన్‌సాగర్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

• వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



రక్తదాతకు సర్టిఫికేట్ అందజేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు/ఖిల్లా ఘణపురం/ పెద్దమందడి, జనవరి 8 : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం ఆయన జన్మదినం సందర్భంగా పెబ్బేరు పీహెచ్‌సీలో టీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. అదే విధంగా ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే పెద్దమందడి మండలం వెల్టూర్ పీహెచ్‌సీలో నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా.. ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మొత్తం 50 మంది రక్తదానం చేసినట్లు చెప్పారు. అలాగే అమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మద్దిగట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు చిన్నారులకు స్లేట్స్, పెన్సిళ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రఘుప్రసాద్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, అమ్మపల్లి సర్పంచు రమేశ్, బాలు, బాలచంద్రయ్య, వెంకటేశ్, సిబ్బంది, నాయకులు శ్రీనివాసగౌడ్, వెంకట్రాములు, రంజిత్‌కుమార్,సు రేందర్‌గౌడ్,సత్య నారాయణ పాల్గొన్నారు.

## షీ టీం సేవలు వినియోగించుకోవాలి

మల్దకల్, జనవరి 8: అమ్మాయిలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే షీ టీంకు వెంటనే ఫోన్ చేయాలని జీ హెచ్‌ఎం నరేశ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అమరవాయి జిల్లా పరిషత్ పాఠశాలలో షీ టీం సభ్యులు లోకేశ్వరి, హనుమంతు, శేషన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంటి దగ్గర పనిచేసే మహిళల భద్రత, ఆన్‌లైన్ ద్వారా వేధించేవారు, సైబర్ నేరాలపై ప్రతిఒక్క మహిళ, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటి విషయాలు తమ దృష్టికి వస్తే వెంటనే 8712670312 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులువెం కట్రాములు, సుమలత, సుష్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఏదుట్లలో ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

గోపాల్‌పేట, జనవరి 8 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, నరెడ్ల సుధాకర్‌రెడ్డిల సహకారంతో ఏదుట్లలో గ్రామానికి చెందిన నరెడ్ల బిచ్చారెడ్డి, వెంకటమ్మ స్మారకార్థం నిర్వహించిన ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలను సోమవారం ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మంద సత్యశీలారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 20జట్లు పాల్గొంటాయని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 30వేల నగదు షీల్డ్, ద్వితీయ బహుమతిగా రూ.20 వేలనగదు షీల్డ్ (దాత నరెడ్ల యుగేంధర్‌రెడ్డి) అందజేయనున్నట్లు ఆర్గనైజర్లు ఖాసీం, వెంకటేశ్, శ్యామ్, బాలరాజు, లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యుగేంధర్‌రెడ్డి, పర్వతాలు, వెంకటేశ్, సురేశ్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, విష్ణు,శ్రీని వాస్‌రెడ్డి, రాంచందర్,రా ములు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



ముగ్గులనుతి లకిస్తున్న ఎంపీపీ గుంతమౌనిక

కొత్తకోట, జనవరి 8 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎంపీపీ గుంతమౌనిక అధ్యక్షతన పోటీలను నిర్వహించగా 30 మంది మహిళా జంటలు అయోధ్య రామ జన్మభూమితోపాటు తెలంగాణ సంస్కృతి ఉట్టి పడే విధంగా ముగ్గులను వేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, తాసీల్దార్ బాల్‌రెడ్డి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు అల్లాబాషా, సర్పంచులు ఎద్దుల లావణ్య, గోవిందునాయుడు, ఆకుల శ్రీను, రామకృష్ణారెడ్డి, కవిత, నాగమణి,అ లీద్, గుంత మల్లేశ్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు

• కలెక్టర్ సంతోష్ • జోగులాంబ గద్వాల ప్రజావాణికి 165 ఫిర్యాదులు

గద్వాల, జనవరి 8: జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ప్రజావాణిలో వివిధ సమస్యలపై చేసిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఐడీవోసీలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, అపూర్వచౌహాన్‌తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లోఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించకపోవడంతో సమస్య ఉన్నవాళ్లు మళ్లీమళ్లీ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వస్తున్నారని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులను మరోసారి రాకుండా వారి సమస్య పరిష్కరించాలని సూచించారు. మీ పరిధిలో ఆ సమస్య పరిష్కారం కాకపోతే తన దృష్టిలో ఉంచాలని కలెక్టర్ సూచించారు. శాఖలవారీగా వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖలకు పంపుతామని, వాటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాఖలవారీగా వచ్చే దరఖాస్తులను తగ్గించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి వివిధ సమస్యలకు సబంధించి మొత్తం 165 దరఖాస్తులు వచ్చాయని అందులో విద్యాశాఖ, పింఛన్లు ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు పరిశీలించి వారంలోగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల కంప్యూటరీకరణ వేగిరం చేయాలి

జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేయాలని, సీఎమ్మార్ లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ, కస్టమ్స్ మిల్లింగ్ రైస్ వానకాలం, యాసంగిపై సీఎస్ శాంతకుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్, ప్రధాన కార్యదర్శి డీఎస్ చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ బీఎం సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. మంత్రి సూచన మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎమ్మార్ డెలివరీ టార్గెట్ పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆరుగ్యారెంటీల దరఖాస్తులను ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాస్, డీసీఎఫ్‌వో రేవతి, డీఎం సివిల్ సప్లై విమల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులుస్వీకరిస్తున్న గద్వాలకలె క్టర్ సంతోష్

## విద్యుత్ అధికారికి డాక్టరేట్



రాచప్పనుస న్మానిస్తున్న విద్యుత్ అధికారులు

వనపర్తి, జనవరి 8 : వనపర్తి విద్యుత్ కేంద్రం డివిజన ల్ ఇంజినీర్ ఎంఅండ్‌పీ-ట్రీ విభాగంలో పనిచేస్తున్న సీహెచ్ రాచప్పకు ఏపీలోని జేఎన్‌టీయూ అనంతపూర్ 13వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. సీహెచ్ రాచప్పకు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లోని పవర్ సిస్టమ్ విభాగంపై చేసిన పరిశోధనకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ అధికారులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

## రైతుల అభ్యున్నతికి చర్యలు

అయిజ, జనవరి 8: రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఏఈవో శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మేడికొండలో వికాస భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ం రైతులకు అందుతున్న లబ్ధి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాయిప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

పెబ్బేరు, జనవరి 8 : మండలంలోని బున్యాదిపురానికి చెందిన వసంతగౌడ్ అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాములు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందమ్మ, ఉపసర్పంచ్ శివరాజు, నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే స్పెషల్ డ్రైవ్

వనపర్తి టౌన్, జనవరి 8: శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నిర్మూలన కోసమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని డీఎస్పీ ఆనంద్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పోలీసులు జిల్లావ్యాప్తంగా నాకాబందీ నిర్వహించగా 23 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, 60 వాహనాలకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు అదనపు ఎస్పీ చెప్పారు. 68 బైక్‌లకు నెంబర్ ప్లేట్లు లేవని మొత్తం 162 బైక్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. 11 వాహనాలకు ట్రిపుల్ రైడింగ్ ఫైన్ వేశామని, 66 బైక్‌లకు హెల్మెట్ లేకపోవడంతో జరిమానా వేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వాహనాలకు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్‌లు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని డీఎస్పీ సూచించారు.

### వడ్డేపల్లి మున్సిపాలిటీలో..

వడ్డేపల్లి, జనవరి 8: వడ్డేపల్లిలో సోమవారం సాయంత్రం ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు సమక్షంలో సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు, సరైన ఆధారాలు లేని 40వాహనాలను పోలీసులు గుర్తించి వాటిని స్టేషన్‌కు తరలించారు. సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాహనాలను తిరిగి ఇస్తామని లేకపోతే కేసులు చేస్తామని సీఐ అన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు

అయిజ, జనవరి 8: అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతున్నందున అక్షింతలను తలపై వేసుకుని ఇంటి ముందు ఐదుదీపాలను వెలిగించాలని ఆలయ కమిటీ సభ్యులు, హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు ప్రజలను కోరుతున్నారు. సోమవారం అయిజ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అక్షింతలను ఊరేగించి, ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రతి ఇంటికీ అక్షింతలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

### మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 8: మండలంలోని శేషంపల్లిలో అమోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలకు సీతారాముల స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.



ఉప్పలలో అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

## పోలీస్ ప్రజావాణికి 4ఫిర్యాదులు

వనపర్తి టౌన్, జనవరి 8 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 4 ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భార్యాభర్తల ఫిర్యాదులు 2, భూతగాదాలకు సంబంధించిన రెండు ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు.

## నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

వనపర్తి, జనవరి 8 : జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తారని గౌరవ సభ్యులు, అధికారులు వారి శాఖాపరమైన నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## వనపర్తికి రామానుజ జీయర్ స్వామి

వనపర్తి టౌన్, జనవరి 8 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి దేవనాద రామానుజ జీయర్ స్వామి రానున్నట్లు ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు సోమవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 6గంటలకు స్వామివారి మంగళ శాసనాలు, ప్రవచనాలు చేయనున్నారని, అదేవిధంగా బుధవారం ఉదయం స్వామివారికి తీర్థ ప్రసాద గోష్ఠి ఉంటుందన్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

## 11న జాబ్ మేళా

వనపర్తి టౌన్, జనవరి 8 : జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లోని ఉర్దూ మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 11న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఇంటర్ విద్యాధికారి జాకీర్‌హుస్సేన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో టెక్ బీఈఈ కార్యక్రమం కోసం 2022, 20223, 2024 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, ఎంఈసీ ఇంటర్ చదువుతున్న, పూర్తిచేసిన విద్యార్థులు మొత్తం 75శాతం మార్కులు ఉండి అందులో మ్యాథ్స్‌లో 65శాతం ఉన్న విద్యార్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి మెమో, ఆధార్, పాస్‌ఫొటో, ఆండ్రాయిడ్ ఫోన్‌తో హాజరుకావాలన్నారు. వివరాలకు 8317638 406 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

అయిజ రూరల్, జనవరి 8: ఇప్పటి వరకు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి లోకరాజు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఉత్తనూరు క్లస్టర్ పరిధిలోని ఈడిగోనిపల్లి, సంకాపురంలో పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. రైతుబంధు దరఖాస్తుకు ప్రభుత్వం ఈనెల 12వరకు గడువును పెంచిందని, ఇంకా దరఖాస్తు చేయని రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతానెంబర్‌తో సంప్రదించాలని సూచించారు.

## పథకాలను వినియోగించుకోవాలి

ఆత్మకూరు, జనవరి 8 : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అశ్విన్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్పయాత్ర క్యాలెండర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆనంద్, సూరి, అంజి, లక్ష్మీనారాయణ, నర్సింహ, బాలు, బాలకృష్ణ, గంగన్న పాల్గొన్నారు.

## ఇటిక్యాల తాసీల్దార్‌గా నరేందర్

ఇటిక్యాల, జనవరి 8: ఇటిక్యాల తాసీల్దార్ గా నరేందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ వెంకటేశ్వర్లు గద్వాలకు బదిలీ కాగా.. ఆయన స్థానంలో గద్వాల తాసీల్దార్‌గా పనిచేస్తున్న నరేందర్ నియమితులయ్యారు. నూతన తాసీల్దార్‌ను కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలందిస్తానని తాసీల్దార్ తెలిపారు.

## వేతనాల పెంపు చర్చలు సఫలం

వనపర్తి, జనవరి 8 : ప్రభుత్వ దవాఖానలో పనిచేసే కార్మికుల వేతన పెంపు చర్చలు సఫలమైనట్లు జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ నరేందర్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ఏజెన్సీ, కార్మికుల చర్చల్లో జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్‌తోపాటు పలువురు వైద్య విభాగం అధికారులు పాల్గొన్నారు. జీవో ప్రకారం నెలకు రూ.11,500 జీతం చెల్లిస్తామని, అలాగే పీఎఫ్‌ను రూ.1800కు పెంచేందుకు అంగీకరించారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ రంగారావు, ఆర్‌ఎంవోలు శివప్రసాద్,ప్రభాకర్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేశ్, ఉమ్మడి జిల్లా కోశాధికారి దేవానంద్ , దవాఖాన కార్మికులు, శ్రీను , నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం

• పథకాలవారీగా దరఖాస్తుల నమోదు
• పర్యవేక్షిస్తున్న అధికారులు
• 17లోగా పూర్తి చేయడమే లక్ష్యం

అయిజ, జనవరి 8: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించేందుకు దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసే పనులు అధికారులు వేగిరం చేశారు. అయిజ మున్సిపాలిటీలో 16 కౌంటర్లు, మండలంలోని 28పంచాయతీలకు సంబంధించిన దరఖాస్తులను 45 కౌంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల నుంచి 8,871, మండలంలోని 28జీపీల నుంచి 15,523 అభయహస్తం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మున్సిపాలిటీ పరిధిలోని 16కౌంటర్లలో ఇప్పటికే 3వేల దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చిన అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి లాగిన్లు ఇచ్చి దరఖాస్తులను ఎంట్రీ చేస్తున్నారు. దరఖాస్తు ఫారంలోని ఆధార్ నెంబర్ ఆధారంగా ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారో వాటిని వేర్వేరుగా అప్‌లోడ్ చేస్తున్నారు. డాటా ఎంట్రీని తాసీల్దార్ షాహెదా బేగం, ఎంపీడీవో సాయిప్రకాశ్, కమిషనర్ నిత్యానంద్ పరిశీలిస్తున్నారు. ఈనెల 17లోగా అన్నిరకాల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది.

### డాటా ఎంట్రీ పకడ్బ ందీగా చేపట్టాలి

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పకడ్బందీగా ఎంట్రీ చేయాలని ఎంపీడీవో సాయిప్రకాశ్ డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో నర్సింహారెడ్డితో కలిసి కార్యాలయంలో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తు ఫారాల్లోని వివరాలను తప్పుల్లేకుండా ఆన్‌లైన్ చేయాలన్నారు. 17లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.



అయిజలో డాటాఎం ట్రీనిప రిశీలిస్తున్న
ఎంపీడీవో సాయిప్రకాశ్

### ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

మల్దకల్, జనవరి 8: మండలంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మీసేవ ఆపరేటర్లు, ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ల సహాయంతో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నారు.

## తప్పుల్లేకుండా డిజిటలైజేషన్ చేయాలి

పాన్‌గల్, జనవరి 8 : అభయహస్తం దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా డాటా ఎంట్రీ డిజిటలైజేషన్ చేయాలని మండల ప్రత్యేకాధికారి రహెమాన్, ఎంపీవో రఘురామ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను జాగ్రత్తగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు మొబైల్ ఓటీపీ వస్తుందని, ఏదైనా అనుమానం వస్తే అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.



గట్టు మండలకేంద్రంలో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న మండల పరిషత్ అధికారులు

## దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు

గట్టు, జనవరి 8: ప్రజాపాలన కార్యక్రమం ముగియడంతో మండల అధికారులు దరఖాస్తుల నమోదులో బిజీ అయ్యారు. మండల పరిషత్ సిబ్బందితోపాటు ఆపరేటర్, పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆరు గ్యారెంటీల దరఖాస్తు ఫారాల్లోని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇదిలావుండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నమోదు ప్రక్రియను గడువులోగా పూర్తిచేస్తామని అధికారులు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794